
సీతారాంపూర్‌లో బతుకమ్మలతో మంత్రి గంగుల, మేయర్ సునీల్‌రావు


నగరంలో బతుకమ్మలతో కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్


రామడుగు మండలం వెలిచాలలో బతుకమ్మ ఆడుతున్న సర్పంచ్ సరోజన, తదితరులు

# అట్టహాసంగా సద్దుల బతుకమ్మ

- సంబురంగా ఆడిపాడిన ఆడబిడ్డలు
- వేడుకలకు హాజరైన మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునీల్‌రావు, కార్పొరేటర్లు, నాయకులు


మంకమ్మతోటలోని రమాసత్యనారాయణ స్వామి ఆలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 22: జిల్లా వ్యాప్తంగా ఆదివారం సద్దుల బతుకమ్మ సంబురాలు వైభవంగా సాగాయి. ఉదయం నుంచే తీరొక్క పూలను తీసుకువచ్చి విభిన్న రూపాల్లో పేర్చి అందంగా తీర్చిదిద్దారు. ఇంటి ప్రాంగణాల్లో అందమైన రంగవల్లికలు తీర్చిదిద్ది, చిన్నా పెద్దా తేడా లేకుండా మహిళలు సంప్రదాయ వస్త్రాలంకరణలతో లయబద్ధంగా ఆడుతూ పాడుతూ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం చెరువులు, కుంటల్లో, వాగుల్లో బతుకమ్మను నిమజ్జనం చేశారు.


బతుకమ్మతో మేయర్ సతీమణి అపర్ణ

### నగరంలో..

నగరంలోని మేయర్ క్యాంపు కార్యాలయం వద్ద మేయర్ సతీమణి వై అపర్ణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. అలాగే, రాంనగర్‌లో రమాసత్యనారాయణ స్వామి ఆలయం ఎదుట డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి-హరిశంకర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయగా పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలు బతుకమ్మ ఆడి పసుపు , కుంకుమలు , సత్తుపిండి వాయినాలుగా పంచుకున్నారు. మార్క్‌ఫెడ్ ఆవరణలో కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో, చైతన్యపురి మహాశక్తి ఆలయంలో పెద్ద ఎత్తున మహిళలు బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు.

### నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాట్లు..

నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మకు భారీగా ఏర్పాట్లు చేశారు. బతుకమ్మల నిమజ్జనం కోసం 16 పాయింట్లను ఏర్పాటు చేశారు. నగరంలోని మానేరు వాగు హనుమాన్ ఆలయం, గార్లకుంట,


బతుకమ్మతో యువతులు

మార్క్‌ఫెడ్, చింతకుంట, వేదభవనం మానేరు బ్రిడ్జి, గౌతమీనగర్ వాటర్ ట్యాంక్ సమీపంలోని మానేరు డ్యాం కట్ట, అల్గునూర్ వాగు, మానకొండూర్ చెరువు, రాంచంద్రాపూర్, శ్రీనగర్‌కాలనీ, సప్తగిరికాలనీ, మార్కండేయనగర్ సమీపంలోని డ్యాం కట్ట, కొత్తపల్లి, రేకుర్తి చెరువులు, వల్లంపహాడ్ బ్రిడ్జి, తీగలగుట్టపల్లి కెనాల్ వద్ద అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు.

### వేడుకలకు హాజరైన మంత్రి, మేయర్

జిల్లా కేంద్రంలో పలు చోట్ల నిర్వహించిన బతుకమ్మ సంబురాలకు మంత్రి గంగుల కమలాకర్, మేయర్ వై సునీల్ రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు హాజరయ్యారు. రాంనగర్‌లో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి-హరిశంకర్, మార్క్‌ఫెడ్‌లో కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు హాజరై మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 22: కరీంనగర్ రూరల్ మండలంలోని అన్ని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.


రాంనగర్‌లోని మార్క్‌ఫెడ్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు


నగరంలో మిద్దెతోట సాగుపై అవగాహన కల్పిస్తూ పేర్చిన బతుకమ్మ


బతుకమ్మతో యువతి


నగరంలో బతుకమ్మలతో మహిళలు, చిన్నారి


గోకుల్‌నగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు


మంకమ్మతోటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు


అల్గునూర్‌లో బతుకమ్మ ఆడుతున్న కార్పొరేటర్ సల్ల శారద, మహిళలు


ప్రకాశం గంజ్‌లో..